
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 19 నవంబర్ 2025 పేజీలు : 14






2 లో..

### ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా

## మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్తును
# నాశనం చేసుకోవద్దు

- మత్తు మందులు, ఆల్కహాల్ వంటి చెడు వ్యాసనాలకు యువత బానిసలు కావద్దు
- విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉంది
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం

**నల్గొండ నవంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

యువత మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గౌతమి జూనియర్ కళాశాలలో పోలీస్, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల దుర్విని యోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మత్తు మందులు, ఆల్కహాల్ వంటి చెడు వ్యాసనాలకు యువత బానిసలు కావద్దని, ఇవి స్లో పాయిజన్ లాంటివని, ఒకసారి అలవాటైతే వదులుకోవడం కష్టమని, దీనివల్ల ...మిగతా 2లో






## చిత్తడి నేలల గుర్తింపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వార్త 2లో

## ఆధునిక వసతులతో కస్తూర్బా పాఠశాల
# భవనాలు నిర్మించాలి

- ప్రతి గురుకుల పాఠశాలకు 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ బిగించాలి
- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున కొన్ని వసతులు కల్పిస్తాం
- అధికారులు కాంట్రాక్టర్ల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



2 లో..



2 లో..

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

## కాల్వపల్లిలో కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల ఆకస్మిక సందర్శన

**రాజాపేట, నవంబర్ 18, (ప్రజా జ్యోతి)**

వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టి ఎన్ని రోజులు అయ్యిందని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం విషయంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం కొరకు ఇసుక ఉచితంగా ఇస్తున్నారా అని అడిగి, ఇటుక ఏ రేటు కి కొనుగోలు చేస్తున్నారని,మేస్త్రికి ఇంటి నిర్మాణానికి ఎంత ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం కు సంబంధించిన మెటీరియల్ ను తక్కువ ధరకు ఇచ్చేందుకు మీ మండలాల్లో కమిటీలు వేశామని తెలిపారు. ఇప్పటి వరకు నిర్మాణం పూర్తయినంత వరకు బిల్లులు వచ్చాయా అని అడిగారు. మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా

### హెచ్డీఎఫ్సీ,యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో హెూం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య భీమాపై అవగాహన కార్యక్రమం



**నల్గొండ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**

హెూం గార్డ్ సిబ్బంది ఆరోగ్య,ప్రమాద బీమా దృష్ట్యా ఏదైన అనారోగ్య సమస్య ఏర్పడితే విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో ప్రమాదం జరిగేతే వారి కుటుంబానికి ఆర్థిక బీమా,ఆరోగ్య బీమాకు సంబందించి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచలన మేరకు హెచ్.డి.ఎఫ్.డి, యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యయంలో అడిషనల్ ఎస్పి సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యల పైన అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ.. హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంకులలో ఖాతా కలిగిన సిబ్బంది ప్రతి సంవత్సరానికి 11650 రూపాయలు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలోని నలుగురు 'భార్య ఇద్దరు పిల్లలకు'33 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు.అలాగే హెచ్డిఎఫ్సి,యాక్సస్ బ్యాంకులలో శాలరీ అకౌంట్ కలిగి ఉండి ప్రతి నెల డెబిట్ కార్డు వినియోగిస్తే అనుకోని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకి 30 లక్షల వరకు ఆర్థిక భీమా వర్తిస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పైన దృష్టి సరించాలని ఏదైనా అనుకోని ఆరోగ్య సమస్యవస్తే ఇలాంటి బీమాలు ఎంతో దోహదపడుతాయన్ని తెలిపారు. అలాగే ఆర్థిక భద్రత పైన దృష్టి సరించాలని, సులువుగా లోన్ ఇస్తామని ఆశ చూపే యాప్ లలో లోన్లు తీసుకోవడం వల్ల అదిక వడ్డీలు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తారని, అలాంటి యాప్ లలో లోన్లు తీసుకోని ఇబ్బందులకు గురి కాకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇలాంటి బీమాలు ఎంచుకోవడం వల్ల మీరు మీ పైన ఆధారపడిన కుటుంభం సభ్యులకు ధీమా కలిగి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి రమేష్,ఏ.ఆర్ డియస్పి శ్రీనివాసులు,హెూం గార్డ్ ఆర్.ఐ శ్రీను, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇన్సూరెన్స్ అధికారులు,హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

**హాలియా,నవంబర్18(ప్రజా జ్యోతి)**

ఈనెల 18, 19 తేదీల్లో హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు హాలియా ఆకాంక్ష పాఠశాల విద్యార్థి ముజ్జ హర్షిత్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ తెలిపారు.ఈనెల 17న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్- 19 జిల్లా చెస్ పోటీల్లో హర్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్ ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు











(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు అని, జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుమందులకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు. అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, భారత దేశంలో ఎక్కువగా మానవ వనరులు ఉన్నాయని, యువత చెడుగా అలవాటులకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు మాట్లాడారు. జిల్లా ఉపవైద్యా ఆరోగ్యశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# ఆధునిక వసతులతో కస్తూర్బా పాఠశాల భవనాలు నిర్మించాలి

**ప్రతి గురుకుల పాఠశాలకు 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ బిగించాలి**

**కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున కొన్ని వసతులు కల్పిస్తాం**

**అధికారులు కాంట్రాక్టర్ల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,
నవంబర్ 18, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం నూతనంగా నిర్మించబోయే కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ భవనాల నిర్మాణంలో విద్యార్థులకు కావలసిన ఆధునిక వసతులను కల్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. మంగళవారం భవనాల కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల లో విద్యార్థినులకు సరిపడా భవనాలు, టాయిలెట్స్, డైనింగ్ హాల్ వంటి ఇతర వసతులు లేవన్నారు. నూతన భవనాలలో విద్యార్థులకు సరిపడా అన్ని రకాల వసతులను కల్పించాలన్నారు. అలాగే ప్రతి గురుకుల పాఠశాలకు, కస్తూర్బా పాఠశాలలకు 100 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. నూతన భవనాల నిర్మాణం నమూనాలను మార్పు కోసం ఇంజనీరింగ్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు వేడి నీటి వసతి కోసం గ్లీజర్లను, విద్యుత్ కు అంతరాయము లేకుండా ఇన్వర్టర్ లను, డైనింగ్ హాల్ కు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, డి ఈ శివకుమార్, కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల గుర్తింపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ నవంబర్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి): సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపు కార్యక్రమాన్ని శనివారం నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా చిత్తడి నేలల సంరక్షణ, నిర్వహణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చిత్తడి నేలల గుర్తింపును పూర్తి చేయాలని, అనంతరం జిల్లా స్థాయి కమిటీ సూచనల మేరకు చిత్తడి నేలల సర్వే, నిర్ధారణ, నోటిఫికేషన్ వంటివి పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా ఇరిగేషన్ అధికారి నాగరాజు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు, హాజరయ్యారు.



# పద్మశాలి సంఘం కోదాడ పట్టణ అధ్యక్షుడిగా గొర్రె రాజేష్

## గొర్రె రాజేష్ కు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ టౌన్,నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గొర్రె రాజేష్, ఉపాధ్యక్షుడిగా ఆనంద వెంకటరావు లను ఆ సంఘ నాయకులంతా కలిసి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షులను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శాలువాతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ పక్షాన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసి సభ్యులందరి మన్ననలు పొంది మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి సత్తిబాబు, సంగిశెట్టి గోపాల్, మామిడి రామారావు, అలవాల వెంకట్, బొల్లం ఉపేందర్,కరివిరాల ఉపేంద్ర చలిగంటి వెంకట్, మాదాల ఉపేందర్, అభి నాయుడు, వేముల వీరబాబు, నాగుల్ మీరా, నరేష్ యాదవ్, మెట్టు శంకర్, దశరథ యాదవ్, ఆవుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఉద్రిక్తత... డీఎస్పీ కార్యాలయం ముట్టడి

**కోదాడ టౌన్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది.సూర్యాపేట జిల్లా చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రిమాండ్‌లో ఉన్న కర్ల రాజేష్ (30) అనారోగ్యంతో మృతిచెందిన ఘటనపై స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజేష్ మృతి పోలీసుల చిత్రహింసల వలన జరిగిందంటూ అతని బంధువులు, ఎస్సీ కాలనీకి చెందిన వందలాది మంది ప్రజలు పట్టణ పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి ఆందోళన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్ చెక్ కేసులో ఈనెల 4వ తారీఖున



రాజేష్ ను చిలుకూరు పోలీసులు విచారణకు పిలిచి 10వ తారీఖున రిమాండ్కు పంపించారని, అప్పటివరకు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు పెట్టారని రాజేష్ తరపు బంధువులు ఆందోళనకు దిగారు. 15వ తారీఖున హుజూర్నగర్ సబ్‌జైలుకు తరలించారు. రిమాండ్‌లో ఉండగానే ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినా వైద్యం ఫలించక మృతి



చెందాడు.. అరెస్టు నుంచి రిమాండ్ వరకు రాజేష్‌పై జరిగిన వ్యవహారాలపై పాక్షికత ఉందని వారు ఆరోపించారు.పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత నెలకొనగా, డీఎస్పీ అక్కడికి చేరుకుని బంధువులతో చర్చలు జరుపుతున్నారు. రాజేష్ మృతి పరిస్థితులను పూర్తిగా విచారిస్తామని, అవసరమైతే మేజిస్ట్రియల్ ఇన్క్వైరీ కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు పోలీసులు రాజేష్‌ను ఎందుకు సమయానికి సరైన వైద్యం అందించలేదని ప్రశ్నించారు.ప్రస్తుతం పట్టణంలో పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ, గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. రాజేష్ మృతిపై పోలీసులు పూర్తి నివేదిక ఇవ్వాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం







## ఆత్మీయ సమ్మేళనం లో సందడిగా గడిపిన విశ్రాంత ఉద్యోగులు

## సభ్యులందరి సహకారంతో కోదాడ సంఘానికి జాతియ స్థాయిలో గుర్తింపు

## విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

**కోదాడ టౌన్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ విశ్రాంత ఉద్యోగుల సహకారంతో జాతీయస్థాయిలో కోదాడ సంఘానికి మంచి గుర్తింపు వచ్చిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం ఖమ్మం క్రాస్ రోడ్డు మామిడి తోటలో సూర్యాపేట జిల్లా కార్యవర్గం తో పాటు అన్ని మండలాల సంఘ సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర కార్యదర్శి శరత్ కుమార్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సంఘ భవనాలను ఏర్పాటు చేసుకొని సభ్యులందరి సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పనిచేస్తుందన్నారు. విశ్రాంత జీవితాన్ని ఆరోగ్యంగా సంతోషంగా గడపాలని పెన్షనర్లు అందరూ సంఘటితంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, హమీద్ ఖాన్, విద్యాసాగర్, పొట్ట జగన్మోహన్ రావు, రవీందర్ రెడ్డి అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కార్మిక - రైతు హక్కుల్ని నిరోధిస్తున్న బీజేపీ ప్రభుత్వం

## 100 ఏళ్ల సీపీఐ పోరాట జ్యోతి బీజేపీ వైఖరిపై నిప్పులు చెరిగిన నేతలు

## జనజీవన సమస్యలకు బీజేపీ కారణం సీపీఐ ప్రచార జాతలో తీవ్ర హెచ్చరిక

## బీజేపీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తోంది: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**కొండమల్లెపల్లి, నవంబర్ 18,(పజాజ్యోతి):**

భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను బీజేపీ ప్రభుత్వం వ్యవస్థాగతంగా కాలరాస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. బాల్ నరసింహ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్రస్థాయిలో విమర్శించారు. సీపీఐ శతాబ్దోత్సవాల సందర్భంగా చేపట్టిన ప్రచార జాత మంగళవారం కొండమల్లెపల్లికి చేరుకోగా, మటిల్డా పాఠశాల వద్ద సీపీఐ మండల నాయకులు ఘనస్వాగతం పలికారు. తర్వాత భారీ ర్యాలీగా చౌరస్తా వరకు ప్రయాణించారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సీపీఐ 100 ఏళ్ల చరిత్రలో బడుగు%-%బలహీన వర్గాల కోసం రాజీలేని పోరాటాలు చేసిన పార్టీగా నిలిచిందని పేర్కొన్నారు. దేశం కోసం ఒక్క రోజు కూడా జైలు శిక్ష అనుభవించని బీజేపీ నాయకులు దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. బీజేపీ పాలనలో నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, కార్మిక హక్కులను నిర్వీర్యం చేసి హమాలీలు, రిక్షాచాలకులు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పరచిందని విమర్శించారు.పల్ల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ, వారి రుణాలను మాఫీ చేస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తోందని ఆరోపించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్. అంజయ్య నాయక్, పల్లా దేవేందర్ రెడ్డి, తూమ్ బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, జగన్, గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, శేఖరాచారి, జయరాములు, సుదర్శన్ రెడ్డి, రామస్వామి, కళ్ళు చరణ్ రెడ్డి, సోంల నాయక్, హమాలి కార్మికులు, వెంకటయ్య సోంల తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి

**హాలియా,నవంబర్18(ప్రజా జ్యోతి) :**

మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి అన్నారు.మంగళవారం హాలియా పట్టణంలో నషాముక్త్ భారత్






అభియాన్ కార్యక్రమం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి హాలియా ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని తెలిపారు.మాదకద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా మానసికంగా కుటుంబ పరంగా సమాజపరంగా ఎదురయ్యే సమస్యలు చట్టం ద్వారా పడే శిక్షణను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గాని, వ్యక్తుల సమాచారం గానీ తెలిస్తే స్థానిక పోలీసులకు గాని 100 నెంబర్ కు డయల్ చేసి తెలుపాలని సూచించారు.మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని యువతలో మత్తు నిరోధక సంకల్పాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజాన్ని మత్తు రహిత వాతావరణం నెలకొల్పడంలో ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్,టీఎంసీ పద్మ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి సరిత,అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే




**నాంపల్లి, నవంబర్,18(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని చూడగోనె స్థాయిలో ఉపాధ్యాయుల పనితీరు ,పాత్ర ఉండాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ నిర్వహించారు.గత ఏడాది సంఘం నిర్వహించిన కార్యకలాపాల నివేదికల పైన విస్తృతంగా చర్చించి భవిష్యత్ లో చేపట్టబోయే కర్తవ్యాలను తీర్మానాల రూపంలో ప్రవేశపెట్టి అమోదించారు. పాఠశాలల పరిరక్షణ, విద్యారంగ సమస్యల సాధన కొరకు టీఎస్ యుటిఎఫ్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాల్సిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వానిదేనని అన్నారు.అనంతరం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కప్పరాజు వెంకన్న ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, యాదగిరి ,గేర నర్సింహా, చింతపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, ఆనందబాబు, సీనియర్ నాయకులు బి. వెంకటయ్య పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి . - ఎమ్మార్వో ఆంజనేయులు



**ఆలేరు నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**

మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్వో ఆంజనేయులు అన్నారు.మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ తో పాటు అధికారులు సిబ్బంది అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలపై ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ వ్యసనంతో జీవితాలు చీకటిలో మునిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.డ్రగ్స్ అలవాటు ఒకసారి పట్టుకుంటే విడిచిపెట్టడం కష్టం అవుతుందని,యువత చదువుఉద్యోగ భవిష్యత్తు అస్తవ్యస్తం అవుతుందని చెప్పారు.స్కూళ్లు,కళాశాలలు,గ్రామస్థాయి సమావేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ప్రజా ప్రతినిధులు,గురువులు,తల్లిదండ్రులను కోరారు.డ్రగ్స్ రవాణా,విక్రయం,వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.డ్రగ్ల రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, ఆర్ ఐ పూర్ణచంద్రరావు ,భద్రయ్య, రికార్డ్ అసిస్టెంట్ భవాని, మండల తాసిల్దార్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# వైభవంగా మాస కళ్యాణోత్సవం,, కార్తీకమాస బోజనాలు

## పూజల్లో పాల్గొన్న పాలకూరీ నరసింహా గౌడ్ రమాదేవి దంపతులు

**మునుగోడు, నవంబర్, 18,( ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామ ఆలయములో మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల మాస కళ్యాణోత్సవం ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్



శిష్య బృందం వైభవంగా నిర్వహించారు.. గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు కుటుంబసభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు....కార్తికమాసం సందర్భంగా శివశక్తి పీఠం ఆధ్వర్యములో కార్తీకమాస వనబోజనాలు నిర్వహించారు..అయ్యప్ప,హనుమాన్,శివ స్వాములు పాల్గొన్నారు..యడవల్లి సురేష్ కుమార్,శ్రీరామోజు వెంకటేశ్వర్లు, తంగెళ్ల బిక్షం, పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బక్కతట్ల స్వామి,శివరాం,అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్,సతీష్, ముషం ప్రణీత్, స్వాములు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మార్కండేశ్వర స్వామి దేవాలయంలో యజ్ఞ పూజ

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 18, (ప్రజాజ్యోతి) : మాస శివరాత్రి ని పురస్కరించుకొని సంస్థానాన్ని మండల కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం శివపంచాక్షరి యజ్ఞ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం హాజరైన ప్రజలకు ఫలహారం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్, ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, మిరియాల రాజారత్నం, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం, కోశాధికారి ఏలే నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మాకం శ్రీనివాస్, కర్నాటి నవీన్, సభ్యులు మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య, పున్న విజయకుమార్, మాకం రామకృష్ణ, సూరపల్లి రాములు, సింగం భాస్కర్, ఆలయ పూజారులు లు చిట్యాల వెంకటేశం, చిట్యాల నరేష్ పంతులు భక్తులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి.



**ఆలేరు నవంబర్ 18 ( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన నీలమ్మ అనారోగ్యం కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎంఆర్ ఎఫ్ చెక్కును ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, దూసరి ఆంజనేయులు, మహేష్ ,భాస్కర్, వెంకటేష్ ,తిరుపతి ,సాయినాథ్ మార్కు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట రైతు వేదిక లో అగ్రీ లీగల్ క్లినిక్

**– హాజరైన లీగల్ సెల్ సభ్యులు కానుగంటి శ్రీశైలం**



**రామన్నపేట, నవంబర్ 18 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలోని రైతు వేదిక నందు లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో ఆగ్రీ క్లినిక్ (వ్యవసాయ న్యాయ సహాయ సలహా కేంద్రం) ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్ నందు లీగల్ సర్వీసెస్ నుండి కానుగంటి శ్రీశైలం హాజరైయ్యారు. ఇక్కడ రైతులకి కావలసిన భూ చట్టాలు, వయో వృద్దులు సంక్షేమం, వ్యవసాయ అనుబంధ న్యాయ సలహాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సమస్యలు ఉన్న ప్రతి మంగళవారం, శు క్రవారాలలో ఇక్కడ క్లినిక్ నందు అందుబాటులో ఉండనున్నట్లు, రైతు హజరవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు.

# ముగిసిన కోటమైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

నిడమానూరు, నవంబర్ 18(ప్రజాజ్యోతి):మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం గ్రామంలో కోటమైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం అమ్మవారికి మధ్యాహ్నం బోనాలు, సాయంత్రం దీపోత్సవం నిర్వహించినట్లు ఈవో నవీన్ కుమార్,ఆలయ చైర్మన్ ఆంజనేయులులు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కోటమైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది .అమ్మవారికి బోనాలు ,దీపోత్సవం కార్యక్రమాల ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు.అదేవిధంగా కోటమైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం అమ్మవారికి బోనాలు సమర్పించడం సాయంత్రం దీపోత్సవం చేసిన తరువాత బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఈవో నవీన్ కుమార్ పేర్కొన్నారు.



# ప్రజల గొంతుకగా నిలిచిన ప్రజా నాట్యమండలి

## వేల్పుల వెంకన్న: ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి



**తుంగతుర్తి, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):**

ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజానాట్యమండలి తన పాటల ద్వారా ముందుకు వెళుతుందని ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనం లో ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కలల కోసం కాదు కళా అనేది ప్రజల కోసం కాళ్లకు గజ్జలు కట్టుకొని పాటల రూపంలో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 80 సంవత్సరాలు అవుతున్నది అవిశ్రాంత ప్రస్థానం ప్రజానాట్య మండలి అత్యధిక సాంస్కృతిక బృందాలు ప్రజా కళా సైన్యం తో ఇది నడుస్తుంది ప్రజానాట్యమండలి పాలకుల యొక్క మోసపూరిత వాగ్దానాలను పెట్టుబడిదారి వ్యవస్థ దోపిడిని ఎప్పటికప్పుడు కళా రూపంలో ఎండ గడుతూ ఈ దేశంలో ఉన్న సామాన్య మధ్యతరగతి ప్రజలను మేల్కొల్పుటకు దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో జరిగిన సా సారా వ్యతిరేక ఉద్యమంలో కళాకారుల ఆటపాట వీధి నాటకాలతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యం చేసిందన్నారు. సమభవన సంఘాలను ఏర్పాటు చేసి పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో మూడో నమ్మకాలు సామాజిక అంశాలు ఎస్టీ ఎస్టీ సప్తై కళాజాతతో ప్రజలను విస్తృతంగా ఆకట్టుకున్నదని అన్నారు. ముఖ్యంగా 1992 నల్గొండ జిల్లాలో జరిగిన సంపూర్ణ అక్షరాస ఉద్యమంలో ఐదు వేల మంది కళాకారులను తయారు చేసి గ్రామ గ్రామాన అక్షరాస్యత ఆవశ్యకతను ప్రచారం చేసి రాష్ట్ర ప్రభుత్వం మెప్పు పొందిందని అన్నారు.ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి రాంబాబు మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలి అంచలంచలుగా ఎదుగుతూ మన రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల క్షేమం కోసం సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కిందిస్థాయి వరకు చేరే విధంగా కలల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చిందని అన్నారు.ఈ మధ్యకాలంలో యువత చెడు మార్గంలో పోతున్న మహమ్మారి డ్రగ్స్ పై కళారూపంతో యువతను చైతన్యం చేయుటకు నడుం బిగించిందని తన ఆటపాట పల్లె శుద్ధులతో వీధి నాటకాల నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ప్రజానాట్యమండలి అలుపెరగకుండా ప్రభుత్వపరంగా ప్రైవేట్ పరంగా మంచి మార్గాల కోసం నిరంతరం చేస్తుందని అన్నారు ప్రభుత్వాలు ప్రజానాట్యమండలి కళాకారులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని అర్హత కలిగిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమానికి మాజీ ప్రజానాట్యమండలి కళాకారుడు జోగునూరి సుందర్ రావు ,కరుణ, మాజీ జెడ్పిటిసి తాడి విజయమ్మ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ,పిఎన్ఎమ్ తుంగతుర్తి బాధ్యులు రాష్ట్ర కమిటీ సభ్యుడు బూర్గుల ప్రభాకర్, ఈదుల వీర పాపయ్య, పోలేపాక శ్రీనివాస్, జై భీమ్ కళాకారుడు పల్లెర్ల మల్లేష్, సైదులు, మచ్చ నరసయ్య, శైలజ, అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సింగారం బిపిఎమ్ గర్భిణీ ధనలక్ష్మి ఆత్మహత్య యత్నం...

**భువనగిరి ఆసుపత్రికి తరలింపు.....**

రాజాపేట, నవంబర్ 18, (ప్రజా జ్యోతి)రాజాపేటలో మంగళవారం సింగారం గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ధనలక్ష్మి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. అద్దె ఇంట్లో బెడ్ రూమ్ కు గడియ పెట్టి ఫ్యాన్ కు చీరతో ఊరేసుకునే యత్నం చేస్తుండగా ఈ విషయం తెలుసుకన్న ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎఎస్ఐ ప్రకాష్ బృందం, ఎక్కడున్న వారి సహకారం తో తలుపును కష్టపడి తెరిచి మెడకు వున్న చీరను తొలగించారు. వెంటనే రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా మెరుగైన వైద్య సేవల కోసం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సమస్యల కారణమే నని ప్రాథమిక సమాచారం.



## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మాచర్ల సంతోష్ కుమార్

**చౌటుప్పల్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**

కోయ్యలగూడెం గ్రామానికి చెందిన ఎర్రగుంట లింగస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాచర్ల సంతోష్ కుమార్, ఇతర కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి లింగస్వామి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సంతోష్ కుమార్, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగస్వామి కుటుంబం భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది అని భరోసా ఇచ్చారు.



## ప్రకాష్ పార్థివ దేహానికి నివాళులు.

**ఆలేరు నవంబర్ 18 ( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన రాపోలు ప్రకాష్ గుండెపోటుతో మరణించగా మంగళవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రకాష్ పార్థివ దేహానికి పూలమాలను వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏ జాస్, మాజీ ఎంపీపీ అశోక్, మల్లెల శ్రీకాంత్, కల్వకుంట్ల లోకేష్, పత్రి రమేష్, అందే అఖిల్, కుటుంబ సభ్యులు తదితరు పాల్గొన్నారు



# ఆరోగ్యవంతమైన గ్రామాలే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**అనంతగిరి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానాలు ఏర్పాటు ప్రభుత్వం చెప్పట్టింది. ఈ నేపథ్యంలో అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామంలో నూతన దవాఖాన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన గ్రామాన్ని ఏర్పాటు చేయడంలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకం అని అన్నారు. రోగులకు చికిత్స





చేసేందుకు ప్రతి గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె దవాఖాన కేంద్రాలు ప్రజల ఆరోగ్య క్షేమం కొరకు నిర్మించామని ప్రైవేటు ఆసుపత్రుల్లో నిరుపేదలైన వారు వైద్యం కొరకు వేల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి నెలకొందని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం కొరకు పల్లె పల్లెన ఆరోగ్య కేంద్రాలు నిర్మించడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో 450 చదరపు అడుగుల విస్తర్ణంలో సుమారు 20 లక్షల రూపాయలతో వ్యయంతో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ చేపట్టామని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్య కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణ దశలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని త్వరలోనే ప్రభుత్వ భవనాలు వినియోగం వినియోగంలో తెచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీశైలం, డిప్యూటీ డీఎంహెచ్ఓ (కోదాడ డివిజన్) వేణుగోపాల్ నాయక్, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, తహసీల్దార్ హిమబిందు, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ ఉమా రాణి,డాక్టర్ వినయ్, అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, బుర్రా పుల్లారెడ్డి,సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, మత్స్య సహకార సంఘ చైర్మన్ కంటి నాగార్జున, ముదిరాజ్ మాజీ చైర్మన్ గుండ్లపల్లి వెంకన్న, ముదిరాజ్ హనుమంతు వెంకటేశ్వర్లు, బాబూ నాయక్, గింజుపల్లి రఘు, ఈదుల కృష్ణయ్య, మేళ్లచెరువు వెంకటయ్య, గూడపురి పున్నయ్య, కొల్లు సుబ్బారావు, వీరబోయిన నాగరాజు, ఆకారపు నరేందర్, దాములూరి మురళి, గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణు, ముదిరాజ్ కంటు నాగేశ్వరరావు, ముదిరాజ్ ఏఎన్ఎం మంగ ఆశావర్కర్లు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామ్య, గ్రామ సిబ్బంది పిఎసిఎస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

నడిగూడెం ప్రధాన వాగు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టాలి.

నడిగూడెం జిపి భవన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



**నడిగూడెం,నవంబర్ 18 ,ప్రజా జ్యోతి**

నడిగూడెం గ్రామంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనంను మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగూడెంకు జిపి భవనం,సీసీ రోడ్లు నిర్మాణంతో పాటు నాలుగు అంగన్వాడి కేంద్రాలకు భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని మరొక అంగన్వాడి సెంటర్ ని కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయమునకు కావలసిన అవసరాలకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. నడిగూడెంలో తేలికపాటి వర్షాలకు కూడ ఎస్సీ బీసీలు కాలనీలు మునుగుతున్నాయని కాలనీలకు ఇబ్బంది లేకుండా చెరువు అలుగుకు సంబంధించిన ప్రధాన వాగుకు శాశ్వత పరిష్కారం చూపుతానని



తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ప్రజలందరూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంను ఆదరించాలని కోరారు. భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనమును త్వరగా పూర్తి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు,కాంట్రాక్టర్ పల్లపు శ్రీనివాస్ ను అభినందించారు. అనంతరం పలువురు అధికారులు,పార్టీ నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్,వేపూరు తిరుపతమ్మ సుధీర్,మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,ఆర్డీవో సూర్యనారాయణ, పి ఆర్ డిఈ హర్ష, తహశీల్దారు రామకృష్ణారెడ్డి,ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏఈ లావణ్య, సింగిల్ విండో చైర్మన్ రాజేష్,స్పెషల్ ఆఫీసర్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి,మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్,కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్నేహితురాలికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

**మునగాల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలం నర్సింల గూడెం జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్లో చదువుకున్నటువంటి (1999%-%2003)చిన్ననాటి స్నేహితుల లో చిలుకూరు మండలంలో నివాసం ఉంటున్న చిన్ననాటి స్నేహితురాలు గాయత్రి భర్త వేణుగోపాల చార్యులు అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకొని చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి 42 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ స్నేహితులు మాట్లాడుతూ స్నేహానికన్నా గొప్ప బంధం మరొకటి లేదు అని అన్నారు మా స్నేహితుల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా మేము ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు, పాల్గొన్నారు.



# చింతకింది హర్షవర్ధన్ పుట్టినరోజున 100మందికి అన్నదానం

నార్కట్ పల్లి, నవంబర్ 18( ప్రజా జ్యోతి): మనం స్వచ్ఛంద సేవ సంస్థ నిరుద్యోగులకు, మరియు నిస్సాయలకు ప్రతినిత్యం ఆకలితో అలమటిస్తున్న నిరుద్యోగులకు నేను సైతం నేనున్నానట్టు మండల కేంద్రానికి చెందిన దైద నాగరాజు ప్రారంభించిన గొప్ప కార్యక్రమానికి ఈరోజు 443 రోజులు అయినప్పటికీ, నేను సైతం పాల్గొంటానని మండల కేంద్రానికి చెందిన చింతకింది లింగయ్య పుష్పలత కొడుకు చింతకింది హర్షవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికి 100మందికి వారి తాత ముప్పిడి మారయ్య అన్నదానం చేపియడం జరిగింది. వారి తాత ముప్పిడి మారయ్య మాట్లాడుతూ 443 రోజుల నుండి ప్రతిరోజు నిత్యం నిరుపేదలకు ఫ్రీ గా అన్నదానం మనం స్వచ్ఛంద సంస్థ చేయడం గొప్ప విషయం,ఈ సంస్థలో 4వ సారి అన్నదానం చేపియడం.నా మనవడు పుట్టినరోజున ఇంతమంది ఆకలికీ మేలు చేయటం లక్షలు సంపాదించన ఈ సంతోషం దొరకదు.మా మనవడు పేరుమీద నిరుపేదల ఆకలి తీర్చాలి అనుకున్నాం. మా ముఖ్యమైన రోజులను ఇంతమంది నిరుపేదల మధ్య మళ్ళీ జరుపుతాను అని తెలియ్యజేశాడు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న చింతకింది లింగయ్య పుష్పలత ముప్పిడి మరయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలు అభివృద్ది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



## కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

**మునగాల అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):%-**

%గ్రామాలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మునగాల మండలం, తాడువాయి లో యన్ హెచ్ ఎం నిధులు రూ 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనం అదేవిధంగా కృష్ణానగర్ గ్రామ నూతన గ పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో కృష్ణానగర్ గ్రామంలో ఇప్పటి వరకు 40 లక్షలకు పైగా అభివృద్ధి పనులు చేశామని, ఇంకా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి స్థలం ఇచ్చిన దాత బేతం లక్ష్మారెడ్డి సుమారు 10 లక్షల రూపాయల విలువగల భూమిని విరాళంగా అందజేసినందుకు ఎమ్మెల్యే దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ,కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ, తహసిల్దార్ సరిత, ఎంపిడివో రమేష్ దీన్ దయాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పల జానకిరెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,బేతం రామిరెడ్డి, వీరంరెడ్డి, లింగారెడ్డి, మిట్టగణవులు రమేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్, ఓరుగంటి రవి, కాలే సామేలు, పనస విజయ్ ,పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రిమాండ్ కు తరలింపు......

## ఎస్సై టి అజయ్ కుమార్




**మోతె నవంబర్18( ప్రజా జ్యోతి):**

భార్య భర్తల మధ్య కుటుంబ కలహాల నెపంతో తరచూ గొడవ పడడంతో భార్యపై అనుమానం వచ్చి రోకలి బండతో కొట్టి చంపిన సిరికొండ గ్రామానికి చెందిన కారింగుల వెంకన్న ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు చేసినట్లు మోతే ఎస్సై టి అజయ్ కుమార్ తెలిపారు.

# మహా పడిపూజలో.. జననేత





## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ 3500మంది స్వాములకు అన్నప్రసాద వితరణ



**మిర్యాలగూడ, నవంబర్ 18,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అయ్యప్ప దేవాలయంలో ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన మహా పడిపూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కుటుంబంతో సహా పాల్గొన్నారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గత 28 రోజులుగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుంది. మండల కాలం(41రోజులు) కొనసాగి ఈ కార్యక్రమంలో మంగళవారం పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త,సామాజిక సేవకుడు గుడిపాటి నవీన్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం 3500 మంది అయ్యప్ప, శివ స్వాములు, ఆంజనేయ, తదితర మాలాధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. స్వాములకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టటం మహా పుణ్యకార్యక్రమంఅన్నారు. ఆ దేవదేవుడి దయతో నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, అభివృద్ధి పరుగులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, గురుస్వాములు దేశిడి శేఖర్ రెడ్డి, నాగరాజు, గోదాల జానకి రామ్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఏర్పాట్లకు పరిశీలన



## బిసి గురుకుల పాఠశాలను సందర్శించిన సైనిక్ స్కూల్ ప్రతినిధుల బృందం

**నాగార్జునసాగర్ నవంబర్ 18 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలని సైనిక్ స్కూల్ ఏర్పాట్లకు పరిశీలన చేసిన సైనిక్ స్కూల్ ప్రతినిధుల బృందం మంగళవారం సైనిక్ స్కూల్ ప్రతినిధుల బృందం బీసీ గురుకులను సందర్శించినట్లు ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎం.జె.పి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సొంతభవ నాలు కలిగి ఉన్న 21 పాఠశాలలను సైనిక్ పాఠశాలలుగా మార్చాలని గురుకుల విద్యాలయ సంస్థ సెక్రెటరీ సైదులు, ఐ.ఎఫ్.ఎస్ ఆదేశాల మేరకు ఈ ఏడాది జులైలో సైనిక స్కూల్ అథారిటీకి దరఖాస్తు చేయడమైనది.ఈ బృందంలో కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ కు చెందిన సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి,పృథ్వీరాజ్,కేంద్రీయ విద్యాలయం నల్లగొండ ప్రిన్సిపల్ శ్రీనివా సులు సమర్పించిన పత్రాలను తనిఖీ నిర్వహించారు.దరఖాస్తు చేసు కున్న సమయంలో జతపరిచిన అన్ని అంశాలకు సంబంధించినపత్రాల పట్లసంతృప్తిని వ్యక్తం చేశారు.పరిశీలననివేదికను ఉన్నతాధికారు లకు అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.సి గురుకుల ఆర్.సి.ఓ స్వప్న,తదితరులు ఉన్నారు.



# పాఠశాలల భవనాల నిర్మాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలకు ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు**

**కస్తూరిబా బాలికల పాఠశాల నూతన బిల్డింగ్ ఆధునిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి )**

తరగతి గదిలో విద్యార్థులు ఏకాగ్రతతో శ్రద్ధగా చదవాలంటే మెరుగైన సదుపాయాలు ఉండాలనే ఆలోచనతో పనిచేస్తున్నట్లుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి తెలిపారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. దాంట్లో భాగంగానే మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయల సొంత నిధులతో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించారు..





నియోజకవర్గంలోని 18 రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు. దాంట్లో భాగంగానే మంగళవారం చౌటుప్పల్ లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో నారాయణపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నూతన భవనాల నిర్మాణం, నూతన బాత్రూంలు టాయిలెట్స్ నిర్మాణం, డైనింగ్ హాల్స్, వంటగది, ప్రహరీ గోడ నిర్మాణం, ఆటస్థలం ఆధునీకరణ తో పాటు విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారం కోసం విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వ నుండి మంజూరై వస్తున్న నిధుల కు తోడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున కూడా సొంత నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణపూర్ కస్తూరిబా బాలికల పాఠశాల నూతన భవనాల నిర్మాణ నమూనాను ఎమ్మెల్యే కు చూయించారు. అధికారులు విద్యార్థినుల అవసరాలకు అనుగుణంగా భవనాల నిర్మాణ నమూనాలో పలు మార్పులు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ చలికాలంలో విద్యార్థులు చన్నీళ్లతో స్నానాలు చేయడం చాలా కష్టంగా ఉంటుందని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడినీటి కోసం గీజర్లు ఏర్పాటు చేస్తామని, వీటితో పాటు, ఇన్వర్టర్, డైనింగ్ హాల్, టాయిలెట్స్ కి సహకారం అందిస్తామన్నారు. రాత్రి సమయంలో వసతి గృహాలలో విద్యార్థులు ఇబ్బందులు పడొద్దని నారాయణపురం మండల కేంద్రంలోని కేజీబీవీ మోడల్ స్కూల్, చౌటుప్పల్ లోని కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాల, చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేటలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలకు విద్యుత్ సమస్య రాకుండా ప్రతి పాఠశాలకు 100 కేవీ ట్రాన్స్ఫార్మర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఫోన్ లో ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు, డిఈ శివ కుమార్, కాంట్రాక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయం

**మాట నిలబెట్టుకున్న చలమల్ల కృష్ణారెడ్డి**



**చౌటుప్పల్, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి )**

: చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తి రైతు ఉపేందర్ రెడ్డి ఇటికాల మరణించడంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఉపేందర్ రెడ్డి ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల సాగు చేసిన పత్తి పంట పాడైపోవడంతో అప్పు తీర్చే మార్గం లేక మానసికంగా కృంగిపోయి మనస్థాపానికి గురై బలవన్మరణం చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి బాధిత కుటుంబానికి భరోసాగా ఆర్థిక సాయం అందజేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 1 లక్ష గ్రామస్తులు, రైతుల సమక్షంలో ఏదుల్ల అరవింద్ రెడ్డి ద్వారా రైతు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదుల్ల నరేందర్ రెడ్డి, శ్రీరామోజు హరికుమార్, వెన్ రెడ్డి నవీన్ రెడ్డి, వెలుగు రాంబాబు, వీరమల్ల శీను, వెన్ రెడ్డి ఇంద్రపాల్ రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

నాగార్జునసాగర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి ఎస్ఐ ముత్తయ్య అన్నారు, మంగళవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మాదక ద్రవ్యాలు సైబర్ నేరాల,నిర్మూలన కార్యక్రమని పాఠశాల యాజమాన్యం వారు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య పాల్గొనరు,అనంతరం గంజాయి డ్రగ్స్,వంటి మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులతో ప్రతిజ్ఞ, ప్రతిజ్ఞ చేయించారు,ఆ తరువాత విద్యార్థులను ఉద్దేశించి పట్టణ ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనరు,డ్రగ్స్,గంజాయి, వంటి చెడు వేషనాలతో యువత భవిష్యత్తు కోల్పోతారని అన్నారు,విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దు అలాగే సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు,అలాగే విద్యార్థులు సైబర్ క్రైమ్ ఫిర్యాదు చేయాలనుకునేవారు 1930 ఫోన్ చేయాలని అన్నారు, విద్యార్థులకు సూచించిన అంశాలు,రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు,అత్యవసర సమయంలో 100 సమాచారం,మహిళా నేరాల వేధింపులు,తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లలితా,సిస్టర్ మథీన,సిస్టర్ శాంతి ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాల్సిందే

**బంజారా ఉద్యోగుల సంఘం డిమాండ్**

**మిర్యాలగూడ, నవంబర్ 18,( ప్రజాజ్యోతి ):**

సమాచార హక్కు చట్టం రాకముందు నుండి ఉపాధ్యాయులగా పనిచేస్తున్న వారిని టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాల్సిందేనని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్ కోరారు. మంగళవారం మిర్యాలగూడలో బంజారా ఉద్యోగుల సంఘ సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ తరబడి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ప్రస్తుత రిటైర్మెంట్ సమయంలో టెట్ పాస్ కావాలనే నిబంధన విధించడం సరైనది కాదన్నారు. విద్యాశాఖలోమారుతున్న పరిస్థితుల సాంకేతికపరిజ్ఞానం,వి జ్ఞానాన్నిపెంపొందించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించడం సరైంది అయినప్పటికీ టెట్ అమలులోకి వచ్చినప్పటి నుండి టెట్ తప్పనిసరి చేయాలని సూచించారు. టెట్ తప్పనిసరి అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులుఆందోళనకు గురవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్సీటిఈ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 2012 తర్వాత ఎంపికైనఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష పాస్ అయి ఉన్నారని, ఆర్టీఈ యాక్ట్ అమల్లోకి రాక ముందు ఉన్న ఉపాధ్యా యులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఈనెల 19న న్యూఢిల్లీలో జరగనున్న ఎన్సిటిఈ సమావేశంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకొని ప్రకటించాలని కోరారు. కేంద్ర విద్యా శాఖ తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో చట్టం చేసి టేట్ నుండి మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్లనాయక్,శ్రీనునాయక్, లాలు నాయక్,సైదా నాయక్,జామ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలి

## నాంపల్లిలో సీపీఐ బస్సు ప్రచార యాత్ర

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**నాంపల్లి, నవంబర్,18(ప్రజా జ్యోతి)**

:ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలను, త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బాల నరసింహ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాయకత్వన నవంబర్ 15న గద్వాల్ లో ప్రారంభమైన సీపీఐ బస్సు ప్రచార యాత్ర మంగళవారం నాంపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఎస్సీ రిజర్వేషన్ల సమయంలో వర్గీకరణకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు పలికింది. తెలంగాణ ఉద్యమానికి ,ఇవాళ బీసీ ఉద్యమానికి పెద్ద ఎత్తున అత్యధిక జనాభా ఉన్న బీసీ వర్గానికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. కాని దురదృష్టం బీజేపీ పార్టీ శాసనసభలలో మాట్లాడి ఇవాళ గవర్నర్ను అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయం చేస్తుందన్నారు. దీంతో పెద్ద సంఖ్యలో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు దూరమవుతున్నాయని మండిపడ్డారు. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి చూపాలని, శాసనసభలో బిల్లు పెట్టి చేతులు దులుపుకోవడం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం సాధించాలన్నారు. సామాజిక న్యాయానికి, బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక పార్టీగా బిజెపి అని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈనాడు రాజ్యాంగం రక్షించుకోవడానికి అంబేద్కర్ వారధులు, లౌకికవాదులు,కమ్యూనిస్టులు,ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా నిలబడదామని తెలిపారు. డిసెంబర్ 25న ఉద్యమాల కిల్ల ఖమ్మంలో జరిగే సీపీఐ పార్టీ వందేళ్ళ ముగింపు ఉత్సవాల బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర ఉద్యమాలు నిర్వహించిన సిపిఐ కి మద్దతు పలికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బస్సు ప్రచార జాతర కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ , సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాల రాజు, కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, సత్తయ్య, దండిగ వెంకటయ్య, నేరళ్ల సైదులు, పల్లె సైదులు, ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ,మొగుదాల సైదమ్మ, కానుగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే చర్యలు తప్పవు



**తుంగతుర్తి, నవంబర్ 18,(ప్రజా జ్యోతి):**

పోషించాల్సిన బాధ్యతను సంతాన విస్మరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అంగన్వాడి సూపర్వైజర్ మంగ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని తూర్పు గూడెం, మానవ బండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల సమావేశానికి హాజరై మాట్లాడారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను గౌరవించాలని, కుమారులు ఎంత ఎత్తు ఎదిగినా తల్లిదండ్రుల వద్ద ఒదిగే ఉండి, తల్లిదండ్రులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కుటుంబ సభ్యులు పోషించనట్లయితే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం స్వర్ణ స్వయంగా వయోవృద్ధుల ఆరోగ్యాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు బింగి జ్యోతి, పోలేపాక అంజలి, గుండ గాని శోభ, ఆశా కార్యకర్తలు నాగమణి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ....

**మోతె నవంబర్ 18( ప్రజా జ్యోతి)**

మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ ఉద్యోగులతో తాసిల్దార్ ఎంపీడీవో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. యువత ఏ దేశానికైనా శక్తి. యువత శక్తి సమాజం దేశం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందువల్ల, గరిష్ట సంఖ్యలో యువత మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో చేరడం చాలా ముఖ్యం. దేశం యొక్క ఈ సవాలును స్వీకరిస్తూ, ఈ రోజు మనం నషా ముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యమై సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదకద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాము ఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలి. కాబట్టి మనమందరం కలిసి మన గ్రామాలను %ంద% మండలాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి దృఢమైన నిర్ణయం తీసుకుందామని. నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి మా శక్తి మేరకు మేము మారకద్రవీణ నిర్మూలనకు పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ,వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి

## భూపాల్ రెడ్డి మృతదేహం, చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**చౌటుప్పల్, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ళ సతీష్, శ్రీనివాస్ రావు, పోలోజు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# లక్కీ డిప్, లాటరీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఇన్స్పెక్టర్ మన్మధకుమార్


**చౌటుప్పల్, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి ) :**

లక్కీ డిప్, లాటరీ, చీటి డ్రా పేర్లతో జరుగుతున్న మోసపూరిత కార్యకలాపాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొంత మొత్తంలో డబ్బు చెల్లిస్తే ప్లాట్లు, బైకులు, విలువైన వస్తువులు, పెద్ద మొత్తంలో నగదు గెలుచుకోవచ్చని ఆకర్షణీయ ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం చట్టరీత్యా నేరమని, పౌరులను మోసం చేస్తూ చట్ట వ్యతిరేకంగా లాటరీలు, లక్కీ డిప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి మోసపూరిత ప్రచారాలను నమ్మవద్దని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.



# బుద్ధవనములో కార్తీక వనభోజనాలు





నాగార్జునసాగర్,నవంబర్,18 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ లోని బుద్ధ వనములో మంగళవారం కార్తీక మాసం చివరి మంగళవారం సందర్భంగా ఉసిరి చెట్ల కింద కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ వనములో ఉసిరి చెట్లకు పూజలు నిర్వహించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన మాట్లాడుతూ చెట్లు లేకపోతే మనుగడే లేదని,వనంలో భోజనం ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. ఉసిరికాయలు తినడం వలన,ఉసిరి చెట్టు గాలి పీల్చడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకోగలుగుతామన్నారు. ఈ సైంటిఫిక్ కారణంగానే కార్తీక మాసంలో ఉసిరి చెట్ల కింద వన భోజనాల సాంప్రదాయం పూర్వం నుండే ఉంది అన్నారు. బుద్ధుని జీవితకాలంలో ఎక్కువ భాగం వన ములతోనే కూడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర,టూరిజం డి ఈ శ్రీనివాస్ రెడ్డి,పెద్దబాబు,నరసింహారావు, టూరిజం హెూటల్ నిర్వాహకులు,వీరారెడ్డి, బుద్ధ వనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పందుల బెడద తొలగించాలంటూ కమిషనర్ కు కొమ్ము శ్రీనివాస్ వినతి

మిర్యాలగూడ, నవంబర్ 18,( ప్రజాజ్యోతి ):



తమ వార్డులో పందులతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తొలగించాలంటూ మంగళవారం 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. సీజనల్ వ్యాధులు విజ్రింబిస్తున్న తరుణంలో పందులు విచ్చలవిడిగా తిరగటం వలన అనేక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ఈ సమస్య ను వెంటనే పరిష్కరించాలంటూ శ్రీనివాస్ కోరారు.

# మాదకద్రవ్యాల నివారణకు కృషి చేస్తామంటూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిజ్ఞ

మిర్యాలగూడ, నవంబర్ 18,( ప్రజాజ్యోతి ):



మాదకద్రవ్యాల నివారణ కోసం తమ వంతుగా కృషి చేస్తామని మిర్యాలగూడ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై లు లావణ్య, ఫర్వీన్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్ లు మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించమని, వాటికి దూరంగా ఉంటామని, తమ కుటుంబ సభ్యులు తెలిసిన వ్యక్తులు సేవించకుండా తమ పరిధిలో అడ్డుకుంటామని, మాదకద్రవ్యాల రహిత భారతదేశాన్ని సృష్టించటానికి తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, సంతోష్,అనిత జ్యోతి, ధనలక్ష్మి అశ్విని, స్పందన,బేబీ రాణి, వినోదా, జానయ్య,స్వామి లక్ష్మయ్య, మీనా, ఎక్సైజ్ సిబ్బంది లతీఫ్,అనిల్ కరుణాకర్, రమణి, శ్రీవాణి,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య రహిత సమాజమే మన లక్ష్యం

## నందికొండ మున్సిపల్ కమిషనర్ వేణు

## నాశ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం





నాగార్జునసాగర్ నవంబర్ 18 ప్రజాజ్యోతి

నందికొండ మున్సిపాలిటీలో ఆరోగ్యకరమైన మరియు మాదక ద్రవ్య రహిత సమాజాన్ని సురక్షితమైన ప్రదేశంగా నిర్మిద్దాం అని మున్సిపల్ కమిషనర్ చింత వేణు అన్నారు, మంగళవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో నాశ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డ్రస్సు,గంజాయి వంటి చెడు వ్యసనాలకు,బానిసలు కాకుండా ఉండాలని మున్సిపాల్ సిబ్బంది,మరియు పారిశుద్ధ్య సిబ్బందితో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు, ఆ తరువాత ఆయన మాట్లాడుతూ ?మాదక ద్రవ్యాల నియంత్రణ మరియు నివారణ దిశగా దేశవ్యాప్తంగా సాగుతున్న పోరాటాన్ని మరింత బలోపేతం చెయ్యాలని కమిషనర్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో సాయిబారద్వాజ్,సాయి కీర్తి రెడ్డి,చేన్నమల్లు,సైదారావ ు,శ్రీనివాస్,ఉమా మహేష్,సురేష్,సయ్యద్ సైదులు బాలాజీ మహేష్ రేణుక లక్ష్మీ ప్రకాష్ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం ఈఎల్ వి ఫౌండేషన్

చండూరు నవంబర్ 18 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మండలం నెర్మట గ్రామంలోని గాదగొని చంద్రయ్య గ్రామంలోని భజన కళాకారుడు ఎంతో మంది గ్రామంలో మరణించిన వారికి రాత్రి మొత్తం భజన చేసి అలరించే వారు చంద్రయ్య మరణించగా అతనిది చాల నిరుపేద కుటుంబంగా గుర్తించిన గ్రామస్థులు నారపాక ఆంజనేయులు, శంకర్, నారపాక మహేష్, లు ఈ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్, డైరెక్టర్ అశోక్ కి తెలుపగా స్పందించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు అందచేశారు. ఇంక ముందు ఈ.ఎల్.వి ఫౌండేషన్ మీకోసం ఆరోగ్యం,విద్య,ఉద్యోగ ఉపాధి ఫౌండేషన్ లక్ష్యం అని, పేద ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారపాక శేఖర్, రవితేజ, రాంబాబు,నాగిళ్ళ దశరథ, నాగిళ్ళ లక్ష్మణ్, గాధ గోని వెంకన్న, గాదగొని నర్సింహా, మండల బారతమ్మ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నివాసంలో బాలాజీ జన్మదిన వేడుకలు

## బాలాజీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నాగార్జునసాగర్ నవంబర్ 18 ప్రజా జ్యోతి**

?కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బాలాజీ నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, మంగళవారం నాగార్జునసాగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ నాయక్ పుట్టినరోజు వేడుకలు,సాగర్ హిల్ కాలనీ ఎమ్మెల్యే నివాసంలో అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే



కేక్ కట్ చేసి బాలాజీ నాయక్ కు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు,ఆ తరువాత వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టినరోజు శు



భాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు పేదల సహాయానికి కట్టుబడి పనిచేసిన తీరు ఆదర్శమని కొనియాడా రు,ప్రజా సేవలో నిత్యం ముందుంటారు,పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న బాలాజీ నాయక్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను అన్నారు, ఈ కార్యక్రమంల ో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి,చంద్రశేఖర్,ఉంగరాల శ్రీను, ప్రసాద్,పగడాల నాగరాజు,రామక్రిష్ణ, సతీష్,సురేష్,ే షక్ ఖాసిం,మద్దాల భాను,ముజీబ్,జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**నల్గొండ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల నందు సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ, నల్లగొండ వాన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి తో కలిసి సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడుతూ.. విద్యార్థులకు వివిధ రకాల సైబర్ మోసాల గురించి వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు ఏ పి కె ఫైల్ మోసాలు డిజిటల్ అరెస్ట్ స్కాములు ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లు ఓ టి పి యూపీఐ సంబంధిత మోసాలు ఆన్‌లైన్ సోషల్ ఇంజినీరింగ్ ట్రాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.అలాగే సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, మోసాలు ఎదురైనప్పుడు ఎక్కడ ఎలా నివేదించాలి, వ్యక్తిగత సమాచారం రక్షణ వంటి అంశాలపై కూడా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులకు ఎలాంటి







అనుమానాస్పద లింకులు, యాప్స్, మెసేజ్‌లను ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్సై గోపాల్ రావు,సైబర్ క్రైమ్ ఎస్సై విష్ణు,సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

## హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి

## డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు

**రంపచోడవరం,**

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷-కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

# క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

## రూ.1.25 లక్షల వద్ద కొనసాగుతున్న తులం రేటు

**హైదరాబాద్,**

దేశీయంగా పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలుతగ్గుముఖం పట్టాయి. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.25 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.1.14 లక్షల వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధర సైతం కిలో రూ.1.56 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈనెల 13వ తేదీన 10 గ్రాముల పసిడి రూ.1.30 లక్షల వద్ద ఉంది. ఐదు రోజుల వ్యవధిలో రూ.5వేల మేర తగ్గింది. వెండి కిలో రూ.1.70 లక్షలు ఉండేది. అప్పటితో పోలిస్తే దాదాపు రూ.15వేలు తగ్గింది. అప్పట్లో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం 4200 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు 4010 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ప్రస్తుతం ఔన్సు 49 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారానికి, అమెరికాలోని వడ్డీ రేట్లకు విలోమ సంబంధం ఉంటుంది. ఫెడ్ వడ్డీ రేట్లు పెంచినప్పుడు బంగారం ధర పడుతుంది. తగ్గినప్పుడు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమెరికా డాలర్ బలపడటం, వచ్చే నెల ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడంతో పసిడికి డిమాండ్ తగ్గింది. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలపడడమూ మరో కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసిన నేపథ్యంలో కీలక ఎకనామిక్ డేటా ఈ వారం వెలువడనుంది. ఫెడ్ గత మీటింగ్‌కు సంబంధించిన మినిట్స్, సెప్టెంబర్ నెలకు సంబంధించి జాబ్స్ డేటా ఈ బుధ, గురువారాల్లో వెలువడనుంది. ఈ డేటా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాన్ని, బంగారం ధరలను ప్రభావితం చేయనుంది. వాస్తవానికి వచ్చే నెలలో మరోమారు వడ్డీ రేట్లలో కోత ఉంటుందని తొలుత అంచనాలు ఉన్నప్పటికీ.. ఫెడ్ అధికారులు మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నారు.

# విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు

**అమరావతి,**

విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది.